ఆర్నకొండ అక్షయ స్కూల్లో

## అనాథలకి ఉచిత విద్య...

02లో

అక్షయ స్కూల్ యాజమాన్యం నిర్ణయం.





# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 16 జూన్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


### నాన్నే ఆదర్శం... నాన్నే మార్గదర్శి...

# నాన్న దారే నాకు రహదారి

-ఓర్పుకి మారుపేరు, నీతికి నిదర్శనం భవిష్యత్తు మార్గదర్శకులు, మన ప్రగతికి సోపానం నాన్న

-అలుపెరగని యోధుడు నాన్న

-తనకంటే ఉన్నతంగా ఉండాలని యోచించేవాడే నాన్న

హ్యాపీ ఫాదర్స్ డే



తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు... అమ్మ నవమాసాలు మోసి బిడ్డకు ప్రాణం పోస్తే.... ఆ బిడ్డ భవిష్యత్తు భారాన్ని భుజాలకెత్తుకునేది.. నాన్న. చిన్న పాదాలతో తన గుండెలపై తంతే పొంగిపోతాడు. ముద్దు ముద్దుగా మాట్లాడితే మురిసిపోతాడు. కేరింతలు కొడుతూ తప్పటడుగులు వేస్తుంటే తానే ప్రపంచాన్ని జయించానని అనుకుంటాడు. నీ సంతోషం చూసి తాను చిన్న పిల్లాడయిపోతాడు. అనుక్షణం నీ గురించి ఆలోచిస్తూ నీకై పరితపించే వ్యక్తి నాన్న.. అనునిత్యం నిన్ను కళ్ళల్లో పెట్టుకుని కాపు కాసే వ్యక్తి నాన్న. కష్టాలను అనుభవిస్తూ, సవాల్లను అధిగమిస్తూ అనుక్షణం బిడ్డల ఎదుగుదలే తన విజయం గా భావించి మురిసిపోతూ ఉంటాడు. నాన్నంటే ధైర్యం, నాన్నంటే సంతోషం, నాన్నంటే ఒక నమ్మకం, నాన్న అంటే సమాజంలో మనల్ని ముందుకు నడిపించే నేస్తం... ఆయనే మన సమస్తం. బిడ్డల భవిష్యత్తు కోసం పరితపించే నాన్నలకు ఇవాళ ఫాదర్స్ డే శుభాకాంక్షలు..

- మునగాల,జూన్ 15(నినాదం న్యూస్)

వివరాలు 2లో

### వీరభద్ర స్వామి భూములను

# పరిరక్షించాలి

ఆలయ భూములు కబ్జాకు గురైతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.



**భీమదేవరపల్లి జూన్ 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం లోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ప్రము ఖ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి సంబంధించిన భూములు అన్యక్రాంతం అవుతున్నాయని వార్తలు రావడంతో శనివారం రోజు ఆల యాన్ని సందర్శించి ఆలయ భూ రికార్డు లను పరిశీలించారు. ఆలయ ఈవో కిషన్ రావు అందుబాటులో లేకపోవడంతో జూని యర్ అసిస్టెంట్ సంజీవరావు, ఆలయ అర్చకులు రాజయ్య రాంబాబులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి ఉన్న మొత్తం భూములు 26 ఎకరాలు అని రికార్డులను మాత్రం 20 ఎకరాలు పట్టా అయిందని ఆలయ సిబ్బంది చాడ వెంకట రెడ్డికి వివరించారు. ఆలయ భూములను సమగ్ర సర్వే చేస్తేనే గాని కబ్జాకు గురైంది లేనిది తెలియదని చాడ వెంకటరెడ్డి అన్నా రు. ఆలయ భూముల పరిరక్షణ కొరకు అఖిలపక్షం ఏర్పాటు చేసి ఆలయ భూముల పరిరక్షణ కమిటీని ఏర్పాటు



చేస్తామన్నారు. వీరభద్ర స్వామికి ఉండవలసిన భూమి ఏమాత్రం కబ్జాకు గురైన సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ విషయాన్ని దేవాదా య శాఖ కమిషనర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళా లని, భూములపై సమగ్ర సర్వే కొరకు కలెక్టర్కు దరఖాస్తు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయసారథి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, కొట్టేపాక రవి ఆదరి రమేష్ ,రావుల తిరుపతి బాలరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట..



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడాలని ఆ వరుణుడిని ప్రార్థిస్తూ జమ్మికుంట ప్రైవేట్ అగ్రికల్చరల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కప్ప తల్లి ఆట ఆడారు. ప్రైవేట్ అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, వర్షకాలం మొదలై సుమారు నెలరోజులు గడుస్తున్న మన ప్రాంతాలలో ఇప్పటి వరకు వాన జాడ లేదని రైతులు పత్తి విత్తనాలు పెట్టి వాన రాక కోసం ఆ వరుణుడు కరుణించాలని తొలకరి వాన కురవాలని ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. పెట్టిన విత్తనాలు మొల కెత్తక పోతే రైతులు నష్ట పోవాల్సి ఉంటుందని, రైతు క్షేమంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని పూర్వకాలంలో మన పెద్దలు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడేవారని అదే తీరున నేడు అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ వీదిలో కప్ప తల్లి ఆట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు వోల్లాల మురళి, యాదగిరి, సంపత్, దొడ్డి రాజు , చిరంజీవి, శ్రీనివాస్, సురేష్, రాజు కుమార్, నరేష్ , రాజు,శ్రీకాంత్, రాజేష్ ,సంతోష్, ఐలయ్య, రాజకుమార్ ,రాజు, కుమారస్వామి , సుమంత్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ మహోత్సవం

**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రం లోని పురాతన సుప్రసిద్ధ శ్రీ రఘునాథ స్వామి ఆలయము లో ప్రతి మాసము నిర్వహిస్తున్న మాస కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కొండపల్లి కిషన్ రావు - రాణి దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో నిర్వాహకులు కొండపల్లి వాసు, కక్కిరేణి రామారావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శంబిరెడ్డి, ఓరుగంటి రమేష్, గరిడేపల్లి ఉపేందర్, అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవ చార్యులు, అఖిల్ కుమార చార్యులు పాల్గొన్నారు



## అల్వాల్లో భారీ మొత్తంలో
# రేషన్ బియ్యం పట్టివేత



**అల్వాల్, జూన్ 15 (నినాదం న్యూస్):** అల్వాల్లో భారీ మొత్తంలో రేషన్ బియ్యం పట్టివేత జరిగింది. పిడిఎస్ 2800 కిలోల అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని రెండు ఆటోలను సీజ్ చేసిన పోలీసులు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో యాదాద్రి జిల్లా తిమ్మాపూర్ తండా కు చెందిన పాండు నాయక్ అనే వ్యక్తిపై గతంలో పిడిఎస్ రైస్ కి సంబంధించిన కేసులు 13 ఉన్నట్టు సమాచారం. ఇలాంటి వ్యక్తిపై పిడి అక్ట్ వేసి కఠిన చర్యలు తీసుకోవాలి అని స్థానికులు వ్యక్తం చేశారు.

## ఆర్నకొండ అక్షయ స్కూల్లో
# అనాథలకి ఉచిత విద్య...

**అక్షయ స్కూల్ యాజమాన్యం నిర్ణయం.**




**చొప్పదండి జూన్ 15 (నినాదం న్యూస్) :** చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రాగంపేట గ్రామంలో దీకొండ మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈయనకు ఇద్దరు చిన్న పిల్లలు వీరి గురించి తెలుసుకున్న అక్షయ ప్రవేట్ పాఠశాల యాజమాన్యం మానవతా దృకృతంతో వెంటనే ఇద్దరు చిన్న పిల్లలకు ఉచిత విద్యను అందివడానికి ముందుకు వచ్చారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్యను అందివడం మంచి నిర్ణయం అని, ఆ పేదకుటుంబం ఎంతో ఆనందించారు. ఇది తండ్రి, తల్లిని కోల్పోయిన అనాథ పిల్లలకు అందరికి మేము ఉన్నామంటూ ఈ నిర్ణయం అందరికి కొనసాగుతుందని అక్షయ స్కూల్ యాజమాన్యం చెప్పారు. అక్షయ స్కూల్ యాజమాన్యం మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో అక్షయ స్కూల్ యాజమాన్యం కారాస్పాండేట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, క్రి, శే,,దీకొండ మహేందర్ కుటుంబసభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతీ, దీకొండ రమేష్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా అష్టమ వార్షికోత్సవ ప్రారంభం



**అల్వాల్, జూన్ 15 ( నినాదం న్యూస్) :** అల్వాల్ హిల్స్ లో గల శ్రీ పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి అందులో భాగంగా శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు ద్వార తోరణ పూజలు నిర్వహించి ధ్వజారోహణ గావించారు. ఈనెల 17వ తారీఖున స్వామివారి కల్యాణోత్సవం జరుపుటకు నన్ను ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ మెంబర్లు తెలియపరిచారు ఆలయ చైర్మన్ మురళీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ మెంబర్లు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# నాన్నే ఆదర్శం... నాన్నే మార్గదర్శి... నాన్న దారే నాకు రహదారి

- **హ్యాపీ ఫాదర్స్ డే**
- **ఓర్పుకి మారుపేరు, నీతికి నిదర్శనం భవిష్యత్తు మార్గదర్శకులు, మన ప్రగతికి సోపానం నాన్న**
- **అలుపెరగని యోధుడు నాన్న**
- **తనకంటే ఉన్నతంగా ఉండాలని యోచించేవాడే నాన్న**



**మునగాల,జూన్ 15(నినాదం న్యూస్):** తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు... అమ్మ నవమాసాలు మోసి బిడ్డకు ప్రాణం పోస్తే.... ఆ బిడ్డ భవిష్యత్తు భారాన్ని భుజాలకెత్తుకునేది.. నాన్న. చిన్న పాదాలతో తన గుండెలపై తంతే పొంగిపోతాడు. ముద్దు ముద్దుగా మాట్లాడితే మురిసిపోతాడు. కేరింతలు కొడుతూ తప్పటడుగులు వేస్తుంటే తానే ప్రపంచాన్ని జయించానని అనుకుంటాడు. నీ సంతోషం చూసి తాను చిన్న పిల్లాడయిపోతాడు. అనుక్షణం నీ గురించి ఆలోచిస్తూ నీకై పరితపించే వ్యక్తి నాన్న.. అనునిత్యం నిన్ను కళ్ళల్లో పెట్టుకుని కాపు కాసే వ్యక్తి నాన్న. కష్టాలను అనుభవిస్తూ, సవాల్లను అధిగమిస్తూ అనుక్షణం బిడ్డల ఎదుగుదలే తన విజయం గా భావించి మురిసిపోతూ ఉంటాడు. నాన్నంటే ధైర్యం, నాన్నంటే సంతోషం, నాన్నంటే ఒక నమ్మకం, నాన్న అంటే సమాజంలో మనల్ని ముందుకు నడిపించే నేస్తం... ఆయనే మన సమస్తం. బిడ్డల భవిష్యత్తు కోసం పరితపించే నాన్నలకు ఇవాళ ఫాదర్స్ డే శుభాకాంక్షలు..

కడుపున మోసి జన్మనివ్వకపోయినా పుట్టిన క్షణం నుంచి నీ బంగారు భవిష్యత్తు గురించి ఆలోచిస్తాడు. ఆకాశంలో నక్షత్రాలను చూపించి కథలు చెప్తాడు. భయం దరి చేరకుండా తన గుండెలపై నిదరపుచ్చుతాడు. ఏది కోరిన చిటికలో తెచ్చిస్తాడు. కుటుంబం కోసం ప్రపంచంతో పోరాడుతాడు. కళల్ని త్యాగం చేసి పిల్లల శ్రేయస్సు కోసం బతుకుతాడు... నాన్నే కదా..! కుటుంబానికి ధైర్యం, భరోసా.. తన త్యాగాల మీద పిల్లల కలల సౌదాలను నిర్మిస్తాడు. ఈనాడు ప్రతిఫలం ఆశించని నిస్వార్థ జీవి. అప్పటివరకు అమ్మతోనే ఉన్నా సాయంత్రం నాన్న ఇంటికి వచ్చాడంటే పిల్లలు ఇక వదలరు. అది.... నాన్న ప్రేమంటే..? ఆయనకు ఎంత పని వచ్చి ఉన్నా పిల్లలు ముద్దు ముద్దు మాటలు చెబుతుంటే పొద్దుగూకే దాకా పడిన కష్టాన్ని ఇట్టే మర్చిపోతాడు. ఎలాంటి ఒత్తిళ్లు పిల్లలపై పడనీయడు. మనసులో ఎన్ని సంఘర్షణలు ఉన్నా బయటకు కనబడనీయకుండా చిరునవ్వులు చిందిస్తాడు నాన్న. నాన్న సముద్రం లాంటి వ్యక్తి... లోలోన ఎన్ని కల్లోలాలు తెలరేగినా సరే.... నిర్మలంగా ఉంటాడే తప్ప తన కుటుంబాన్ని కల్లోలబరితం కానివ్వరు. తనంటే అందరికీ భయం కావచ్చు తన గంభీర స్వభావంతో నిన్ను నిరంతరం వాదిస్తాడు కావొచ్చు.... కానీ తన ప్రవర్తన చాటున నిన్నో ప్రయోజకున్ని చేయాలన్న ఆరాటం నాన్నది. మనకి ప్రపంచాన్ని పరిచయం చేయడమే కాదు... ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించాలని కాంక్షిస్తాడు. నాన్నే మన రియల్ హీరో. స్కూల్లో ఎవరైనా ఏదైనా అంటే మా డాడీ ఎవరో తెలుసా... అని నీ బెదిరింపు వెనక ఉన్న ధైర్యం, నీ నమ్మకం నాన్న. నీలోని తప్పులను ఎత్తిచూపే ధైర్యం నాన్నకు మాత్రమే ఉంది. నాన్న చెప్పాడంటే ఆ ఆలోచనని మానుకోక తప్పదు. ఆయన అనుభవాలే పూల బాటలు. నీ గురించి నిస్వార్థంగా ఆలోచించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది నాన్నే... తన కష్టం తన ఫలితం తాను అనుభవించకుండా నీకోసం త్యాగం చేసి నువ్వు ఆనందంగా ఉంటే మురిసిపోతాడు. నువ్వు పుట్టిన క్షణం నుంచి నువ్వే ఆయన జీవితం. నీ ఎదుగుదల నీ విజయం నీ బాధ ఆయనవని భావిస్తూ... నేనున్నానని ధైర్యం చెబుతూ ముందుకు నడిపిస్తాడు. తప్పటడుగులే కాదు తప్పుడు మార్గంలో నడిస్తే దండించి సన్మార్గంలో నడిపిస్తాడు.నాన్న శ్రమజీవి.. కుటుంబం కోసం అలుపెరుగని ప్రయాణం,బాధ్యతల బరువులు మోస్తూ ఎన్నో త్యాగాలు తన ఇష్టాలు కూడా మర్చిపోయి. తన వారి కోసం ఆలోచిస్తూ బతికే నిస్వార్థ వ్యక్తి నాన్న. అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది. వెలకట్టలేని నాన్న ప్రేమకు, త్యాగానికి.... హాట్సాఫ్.. మన రియల్ హీరో నాన్నలకు ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

# మైనారిటీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది

**మైనారిటీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది**
**టెమ్రీస్ లో అక్రమ అడ్మిషన్లను అరికట్టకుంటే ఉద్యమిస్తాం**
**టెమ్రీస్ హెడ్ ఆఫీస్ లో ఉన్న జిల్లా ఇంచార్జి దామోదర్ రెడ్డి, శ్రీనివాసరావుల ప్రమేయంతోనే**
**అక్రమ సీట్ల దందా కొనసాగితొంది**
**ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్**



**కరీంనగర్ జూన్ 15(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు నాణ్యమైన విద్యను అందించి వారిలో విద్యా ప్రమాణాలు పెంచడం కోసం ఏర్పాటుచేసిన తెలంగాణ మైనారిటీ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని తక్షణమే మైనారిటీ గురుకులాల్లో జరుగుతున్న అక్రమ అడ్మిషన్ల వ్యవహారాన్ని, తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు స్పందించి, జోక్యం చేసుకొని నిలిపివేయాలని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు . 75% ముస్లిం మైనారిటీలతో భర్తీ చేయాల్సిన సీట్లు మైనారిటీ ఇతరులతో ఎక్కువ శాతం భర్తీ చేస్తున్నారంటే ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారం వేలాది రూపాయలు చేతులు మారుతూ మైనారిటీ గురుకులాల్లో మెజార్టీగా కేవలం కరీంనగర్ జిల్లాలో మైనారిటీలు కాని వారితో భర్తీ చేస్తూ అక్రమ దందాకు తెరలేపారని ఆరోపించారు. చొప్పదండి నియోజక వర్గానికి చెందిన ఓ పార్టీ నేత ఫోన్ నెంబర్తో 12 అక్రమ అడ్మిషన్లు ఎలా పొందారో ఇప్పటికిప్పుడు 120 మంది మైనారిటీలు కాని వారిని తీసుకోవాలని టెమ్రీస్ హెడ్ ఆఫీస్ నుంచి ఆదేశాలు ఏ విధంగా జారీ చేస్తున్నారో ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. మైనారిటీ గురుకులాలకు కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా ఉన్న దామోదర్ రెడ్డి, శ్రీనివాసరావులు టెమ్రీస్ హెడ్ ఆఫీస్ లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తూ, కొందరు ప్రిన్సిపాల్లతో కలిసి, గత కొన్ని సంవత్సరాలుగా ఈ అక్రమ దందాకు తెరలేపుతున్నారని, తక్షణమే దామోదర్ రెడ్డిని, శ్రీనివాసరావును తొలగించాలని డిమాండ్ చేశారు. 75 శాతం మైనారిటీలతో భర్తీ చేయాల్సినటువంటి సీట్లను, మైనార్టీలు కాని వారితో ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. వేలాది రూపాయలు చేతులు మారుతూ, ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారానికి తెరలేపి మెజారిటీగా, మైనార్టీలు కాని వారిని భర్తీ చేసి, మైనారిటీ గురుకులాలను నిర్వీర్యం చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోబోమని, ఖచ్చితంగా మైనారిటీల అందరినీ ఏకంచేసి ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ లు జోక్యం చేసుకొని, అవినీతికి పాల్పడుతున్న హెడ్ ఆఫీస్ లో జిల్లా ఇంచార్జిగా ఉన్న ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని, మైనార్టీ గురుకులాలను ప్రక్షాళన చేయాలని, అవినీతి అక్రమాలను అరికట్టాలని, అక్రమ అడ్మిషన్లను తక్షణమే నిలిపివేయాలని, ఏసీబీ లేదా విజిలెన్స్ ద్వారా ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి ముస్లిం మైనారిటీ సీట్లలో అక్రమంగా అడ్మిషన్లు పొందిన మైనార్టీయేతరులను తొలగించాలని, ఇటీవలే టేమ్రిస్ కరీంనగర్ జిల్లాలో పొందిన అక్రమ అడ్మిషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారాన్ని ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# వామపక్షాలు బలపడితేనే పేద ప్రజలకు బలం

- వ్యాపారస్తులు పాలకులుగా ఉంటే ప్రజాస్వామ్యానికి ముప్పు
- సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి జూన్ 15 (నినాదం న్యూస్) :** దేశంలో వామపక్షాలు బలంగా ఉంటేనే ప్రజలకు బలం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండలో విలేకరులతో మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తీరుపై మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ పాలనకు ప్రజలు చెక్ పెట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో పేరుకే ఎన్ డి ఏ కానీ బిజెపి ఏకపక్షంగా వ్యవహరించేది , కానీ నేడు ఎన్ డి ఏ లో చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లేకుంటే ప్రభుత్వమే లేదని అన్నారు. 543 పార్లమెంట్ స్థానాలలో 251 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని , మోడీ మంత్రివర్గంలో 18 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఎన్నికల విధానంపై చర్చ జరగాలి అంటూ, పరిపాలనలో ఉన్నవారు లబ్ధిదారులుగా ఉండకూడదు అన్నారు, వ్యాపారస్తులు పాలకులుగా ఉంటే వారు తీసుకునే నిర్ణయాలు వారి సంబంధించిన కంపెనీలు, భాద నిర్మాణ సంస్థలు వారివి అయినప్పుడు వారి సంస్థలకు లాభాలు వచ్చేలా,అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటారు కానీ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టడం తగ్గుతుందని చాడ వెంకటరెడ్డి అన్నారు.ఇలాంటి పాలకుల వల్ల పేదలకు అంకోరా సంక్షేమ పథకాలు తప్ప వాళ్ళ అభివృద్ధి కొరకు వీరు పెద్దగా ఏం చేయారని అన్నారు. గ్యాస్ సిలిండర్ ధర 1200 ఉంటే 500 తగ్గించి సబ్సిడీలు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదని ధరలు తగ్గింపు పై దృష్టి పెట్టాలని అన్నారు. పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించి కార్మికులకు సరైన వేతనాలు అందించా లన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అలాగే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. వామపక్షాలు బలంగా ఉంటేనే ప్రజల ధైర్యంగా ఉంటారన్నారు గత యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాలు బలంగా ఉండడం వల్లనే సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ చట్టం మొదలగునవి వచ్చాయన్నారు .రాష్ట్రంలో బిజెపికి 8 సీట్లు రావడం అంటే కాంగ్రెస్ పార్టీ ముందుగా చెప్పినట్టు ప్రజల్లో ఉండి పరిపాలన చేయాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## టీచర్ పోస్టుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం.

**భీమదేవరపల్లి జూన్ 15 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్లో టీచర్ పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం అయిందని ప్రిన్సిపల్ బండి కుమార్ తెలిపారు. ఇంగ్లీష్ టీచర్ కొరకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంగ్లీష్ సబ్జెక్టు కొరకు పిజిటి, అలాగే ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు సోషల్ టీచర్ టి జి టి కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తగిన అర్హత గల ధ్రువపత్రాలతో ఈ నెల 18న పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి పంపిణీ చేయాలి

**అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి**
**అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి జూన్ 15 (నినాదం న్యూస్):** భారత దేశంలోని 28 రాష్ట్రాలలో మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రతి ఇంటింటికి భారత రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను చైనా దేశంలో 425 ఫీట్ల విగ్రహాన్ని అదేవిధంగా లెనిన్ చే ప్రభావిత ప్రాంతమైన రష్యాలో అంబేద్కర్ ప్రతిమను ప్రభుత్వ భవనాలలో కొలుస్తున్నారు, మన దేశంతో పాటు మిగతా దేశాలలో కూడా అంబేద్కర్ కు ఆయన ఆలోచన విధానంతో విగ్రహాలను ఏర్పాటు చేస్తు తన ఆలోచ నను అనుసరిస్తూ ఉన్నారు. ఐక్యరాజ్య సమితి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించారు. ఆయన రచించిన రాజ్యాంగంను భారతదేశంలోని ప్రతి ఇంటింటికి అందజేస్తు రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నము. భారతదేశంలోని మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాం శాలలో చేర్పించాలి అని మాట్లాడుతూ దేశ చరిత్ర కాలగర్భంలో కలిసిన మహనీయుల జీవిత చరిత్రలను వారి ఆశయాలను ,ఆలోచనలు అనునిత్యం అనుసరించాలంటే వారి యొక్క జీవిత చరిత్రలను పాఠ్య పుస్తకాలలో ముద్రిం చాలి.మేధావులనీ చెప్పుకుంటున్నాము కానీ వారి ఆదేశాలను ఆశయాలను మనం అనుసరించకుండా నామమాత్రంగా అంబేద్కర్ తో పాటు మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి భారత దేశ వ్యాప్తంగా మన దేశంలో పుట్టిన మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించడం వలన ముందు తరాలకు మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడిచే విధంగా వారి సేవలు,వారు చేసిన కార్యక్రమాలను అనుసరించి ముందుకు పోతారనే ఉద్దేశంతో మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, భారత రాజ్యాంగాన్ని భారతదేశంలో ఉన్న ప్రతి ఇంటికి గడపగడపకు చేర్చే విధంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో ప్రతి పిల్లవానికి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నము ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, బీసీ నాయకులు వేముల జగదీష్,గిరిమల్ల చంద్రమౌళి, గంగారపు రవీందర్,కొమురయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంజాయి అక్రమ రవాణా ..

**11మంది యువకులు అరెస్ట్...**
**నాలుగున్నర కేజీల గంజాయి స్వాధీనం**



**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 11 మంది యువకులను ఎక్సైజ్ శాఖ దాడులలో పోలీసులు పట్టుకున్నారు. శనివారం కోదాడ పట్టణంలో పలు ప్రాంతాల్లో కోదాడ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. గంజాయి రవాణా చేస్తూ 11 మంది యువకులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి నాలుగున్నర కేజీల గంజాయి రెండు ఆటోలు,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శంకరయ్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యాదయ్య గోవర్ధన్ సిబ్బంది ఉన్నారు...

## ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ జన్మదిన వేడుకలు



**రామగిరి జూన్ 15 నినాదం న్యూస్:** ఆర్జి-3 ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఆర్జి-3 లోని ఓసిపి2 లో పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఆర్జి 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఓడేటి చంద్రశేఖర్,బత్తుల రమేష్, , సత్రం సమ్మయ్య, భద్ర రమేష్,, మండల రమేష్, దుండే రాజేందర్, పుట్టరాజయ్య, చంద్రశేఖర్,అజ్మీర్ శివకుమార్, సల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటి ... అభాగ్యుని మృతదేహానికి అంత్యక్రియలు



**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పిడుగు. వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు.దహన సంస్కారాలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో విషయం తెలుసుకొని అభాగ్యుని అంత్యక్రియలు నిర్వహించేందుకు దొరకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం. హనుమంతరావు మానవత్వాన్ని చాటుకొని అంత్యక్రియల నిమిత్తం శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి దగ్గరుండి దహన సంస్కారాలను నిర్వహించారు. మానవత్వం కనుమరుగవుతున్నఈరోజుల్లోనూ మంతరావు చేసిన సామాజిక సేవను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తిపాక. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు భీమాల.బ్రహ్మం, సోందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**చింతపల్లి, జూన్ 15 ( నినాదం న్యూస్)** మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను హనుమాన్ దీక్షితులు ఆధ్వర్యంలోశనివారం అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఆలయంలో ఉదయం 8.00 గంటలకు స్వామివారికి అత్యంత ఘనంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పంచగవ్య ప్రాశన, అకల్మష హోమం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కావేటి యాదమ్మ ఫకీర,తేరటపల్లి గురునాథం, డాక్టర్ మోహన్ రెడ్డి, వెంకటయ్య, నరేందర్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం, హత్య, బాధాకరం..

**నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి ....**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు బైరగోని ప్రభాకర్ గౌడ్..**



**సుల్తానాబాద్, జూన్ 15 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివా రులో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పా ల్పడి,హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉ రితీయాలని,ఇకముందు ఇలాంటి సంఘటన లు జరగకుండా ఉంటాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరగోని ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువ చ్చిన చిన్నారులపై,మహిళలపై అఘాయిత్యా లు ఆగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశా రు.నిత్యం ఇలాంటి సంఘటనలు ప్రతిచోట జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కామంతో క ళ్ళు మూసుకొని వయసుతో సంబంధం లేకుం డా అత్యాచారలకు పాల్పడడమే కాకుండా హ తమార్చడం బాధాకరమని అన్నారు. చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ,చిన్నారి కుటుంబానికి ప్రభు త్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.